18 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 8 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

## ఆరవ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ – 2025




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఇంద్రారెడ్డినగర్ కాలనీకి చెందిన మైలవరపు భవాని ఇటీవల కేరళ రాష్ట్రం త్రిసూర్ జిల్లా కున్నంకులంలో జరిగిన ఆరవ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ -2025 లో 50, ఎక్కువ వయస్సు ఉన్న వారికి జరిగిన 5 కే మీటర్ల రన్ ఈవెంట్‌లో 2 వ స్థానం సాధించి రజత పతకంను సాధించించారు. 10 కే మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానం పొంది కాంస్య పతకంను సాధించారు. దీంతో మైలవరపు భవాని సంతోషం వ్యక్తం చేశారు.

# కుల్కచర్లలో అక్రమంగా ఇటుక తయారీ...

- మామూళ్ల మత్తులో అటవీ శాఖ అధికారులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- బట్టీలో మగ్గుతున్న బాల్యం
- ఉచిత విద్యుత్ పక్కదారి
- అక్రమ ఇటుక ఆగడాలపై పట్టించుకునే నాథుడు కరువు


ఇటుక బట్టీలో మగ్గుతున్న బాల్యం.


ఇటుక బట్టీలో మగ్గుతున్న బాల్యం.

కుల్కచర్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటుక తయారీ జోరం దుకుంది. అడవిలో ఉన్న చెట్లను నరికి ఇటుకలకు ఉపయోగిస్తున్నారు. గుంపులు గుంపులుగా ఇటుక దందా నిర్వహిస్తున్నారు. ఎటువంటి అనుమతుల లేకుండా ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తూ నిబంధనలకు ఉల్లంఘిస్తున్నారు. వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్తును హరితహారం కింద నాటిన చెట్లను విచ్చలవిడిగా నరికి తమ వ్యాపారానికి అనుగునంగా వాడు కుంటున్నారు. మట్టి కోసం చెరువుల్లో తవ్వకాలు చేపడుతున్నారు. కుల్కచర్ల మండలం లో పలుచోట్ల ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుకబట్టీలపై, నేటి దినపత్రిక సూర్య న్యూస్,ప్రత్యేక కథనం.

3 లో

## కొత్తగడి బాలికల సోషల్ వెల్ఫేర్ స్కూల్,కాలేజ్‌ను తనిఖీ చేసిన సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 07):వికారాబాద్ కొత్తగడిలోని బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలను శుక్రవారం సాయంత్రం సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆకస్మీకంగా తనీఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ) ఉమా హారతి,వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర, ప్రిన్సిపల్ సాయిలత, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలు చేస్తే కఠినచర్యలు తప్పవు

- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
- తుక్కుగూడలో

చెరువులు,కుంటలను అధికారులతో కలిసి పరిశీలన



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 07): చెరువులు, కుంటలు, నీటి కాల్వలను కబ్జా చేస్తే కఠినచర్యలు తప్పవని హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాటిలోని సూరం చెరువు, కొత్తకుంట, సావనికుంటలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులతో వీటి విస్తీర్ణం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కమీషనర్ మాట్లాడుతూ...

మిగతా 6లో

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం



## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సామాజిక న్యాయం జరుగుతుందని, అన్ని వర్గాల వారు సంతోషకరమైన జీవనగమనం పొందుతారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిదిలోని నాగులపల్లి గ్రామంలో బీసి కులగణన, ఎస్సి వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నుండి నాగుల పల్లి మీదుగా ఈదులపల్లి గ్రామం వరకు నాలుగు కిలోమీటర్ల మేర రూ.1.70 కోట్లు, నాగుల పల్లి నుండి రాసుమల్లగూడ బీటి రోడ్డుకు రూ.60 లక్షలు, గ్రామంలో రూ. 7 లక్షల ఎస్‌డిఎఫ్ నిదులతో ఎస్సి కాలనీలోని రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీలో బీసి కులగణన, ఎస్సి వర్గీకరణ ఆమోదం పొందిన ఫిబ్రవరి నాలుగవ తేది తెలంగాణ రాష్ట్రంలో మరచిపోలేని సుధీర్ఘ దినంగా నిలిచిందన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పీసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించిన అనంతరం అసెంబ్లీలో తీర్మాణం ప్రవేశపెట్టారన్నారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే చేసిన వారు వారి రాజకీయ ప్రయోజనాల కోసం ఆ అంశాన్ని వాడుకున్నారన్నారు. అటువంటి నాయకులు నేడు బీసిల సంఖ్య తగ్గిందని కొత్త నాటకాలు మొదలు పెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ప్రజలకు ఉపయోగపడే విదంగా, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకలు రఘు, ఇబ్రాహిం, అరుందతి, రాజు, రాములు గౌడ్, యాదయ్య, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# 4 కోట్ల 55 లక్షలతో సిఆర్ఆర్ రోడ్ల నిర్మాణం

- త్వరలో పనులు ప్రారంభం
- తాండూర్ డివిజన్ ఈఈ సత్యనారాయణ రెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07): గ్రామీణ రోడ్లు ప్రజలు వ్యాపారాలు నడపడానికి, వస్తువులను రవాణా చేయడానికి, పనికి వెళ్లడానికి, ఆరోగ్య సంరక్షణను పొందటానికి మరియు మరిన్నింటికి సహాయపడతాయి. అయినప్పటికీ వాటి ముఖ్యమైన పాత్ర ఉన్నప్పటికీ, తక్కువ బడ్జెట్లు పరిమిత శ్రమ కారణంగా వాటిని నిర్మించడం నిర్వహించడం తరచుగా కష్టం సరసమైన, అధిక-నాణ్యత మౌలిక సదుపాయాలు లేకపోవడం ఆర్థిక వ్యక్తిగత అవకాశాలను పరిమితం చెయ్యడానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం సి ఆర్ ఆర్ పనులను చేపట్టడానికి టెండర్ పూర్తిచేసి పనులను ప్రారంభించడానికి శుక్రవారం తాండూరు మండల పరిధిలోని కోట బాస్ పల్లి, ఓగిపూర్, వీరారెడ్డిపల్లి గ్రామాలలో రోడ్లను పరిశీలించడం జరిగిందని తాండూర్ డివిజన్ ఏఈ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ముందుగా ఆయా గ్రామాలలో స్థలాలను పరిశీలించిన అనంతరం వివరాలు వెల్లడించారు. తాండూరు మండల పరిధిలోని కోట బాస్ పల్లి నుండి మల్కాపూర్ వరకు 1.7 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 30 లక్షల రూపాయలు, వీరారెడ్డి పల్లి నుండి బెల్కటూరు వరకు 2.7 కిలోమీటర్ కు ఒక కోటి 75 లక్షలు, ఓగిపూర్ ధర్మశాల నుండి కర్ణాటక బార్డర్ వరకు 2.2 కిలోమీటర్కు ఒక కోటి 50 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసి టెండర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ టెండర్ ను ఎంఎంఆర్, కన్స్ట్రక్షన్ మరియు ఈశ్వర్ రెడ్డి లు టెండర్ తీసుకోవడం జరిగిందని త్వరలో పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి అంతర్గత రోడ్లు మట్టి రోడ్డు నుండి బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ నాగభూషణం, ఏ ఏ నందిని రెడ్డి, కోట బాస్ పల్లి నాయకులు రాందాస్, భోగిపూర్ కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

### పెద్దేముల్ ఉన్నత పాఠశాల వేధిక నిర్మాణానికి ...

# ఆంగ్ల ఉపాధ్యాయుడు ద్యావరి నరేందర్‌రెడ్డి రూ.లక్ష 80వేల విరాళం






పెద్దేముల్ , మేజర్‌న్యూస్(పిబ్రవరి 07):పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి తాను ఉన్నంత వరకు పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులకు చేదోడు వాదోడుగా ఉంటానని పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ద్యావరి నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల్లో వేధిక నిర్మాణానికి తమ తల్లి తండ్రులు కీర్తి శేషులైన ద్యావరి నారాణమ్మ- ద్యావరి చిన్న రాంరెడ్డి జ్ఞాపకార్థం పేర రూ.లక్ష 80వేల నగదును అందచేశారు.అనంతరం భూమి పూజ చేశారు.పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యారాలు ఎస్. సునిత మాట్లాడుతూ పాఠశాలల్లో బోధన చేస్తు , పాఠశాల అభివృద్ధికి , వేధిక నిర్మాణం కోసం ఆంగ్ల ఉపాధ్యాయుడు ద్యావరి నరేంద ర్‌రెడ్డి రూ.లక్ష 80వేలు విరాళం ఇవ్వడంతో ఆయనను అభినందించారు తాను ఉన్నంత వరకు స్థిర కాలంగా గుర్తింపు ఉంటుందన్నారు.పాఠశాల అభివృద్ధి విషయంలో బాగం పంచుకోవడంతో ద్యావరి నరేందర్‌రెడ్డి ముందుంటారని ప్రశంశించారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ శ్రీమతి హమ్మది బేగం మాట్లాడుతూపెద్దేముల్ గ్రామానికి చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు ద్యావరి నరేందర్‌రెడ్డి సేవలు మరువలేని వన్నారు.పాఠశాల అభివృద్ధికి తల్లి తండ్రుల పేర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పేద విద్యార్థులకు చేయుతతో పాటు నే నున్నా నంటు మందున్నారు.విరాళ దాత ద్యావరి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తన స్వగ్రామ మైన పెద్దేముల్ పాఠశాలకు సేవ చేసే బాగ్యం కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.రైతు కుటుంబంలో జన్మించిన తనకు గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాల అంటే దేవాలయంతో సమాన మన్నారు.భ్యవిష్యత్తుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు తమ తల్లి తండ్రులు పేర చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు శ్రీధర్,సంధ్యారాణి, శంకర్,రాంలింగేశ్వరావు, నజీర్‌హమ్మద్, అప్పుల నాయుడు,శిరిషాదేవి, అనురాధ, రాధ,రవికుమార్, యాదగిరి,అనిత, కవిత,ప్రతిభ, నర్సిములు,సవితతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07):ఆమనగల్లు మండలంలోని పోలేపల్లి, సీతారాం నగర్ తండా, చెన్నంపల్లి, మంగళపల్లి, శెట్టిపల్లి గ్రామాలలో శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ గ్రామ సభలను ఆయా గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం లో చేసిన పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మాధవరెడ్డి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ ఆఫీసర్లు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07):ఆమనగల్లు పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆయా తరగతి గదులలో విద్యార్థులకు పాఠాలను చాలా చక్కగా బోధించారు. ఈ సందర్భంగా డిటిడిఓ గా నందిని, ఏటిడిఓ గా శిరీష, హెడ్మాస్టర్ గా గీతాంజలి, హెచ్ డబ్ల్యు ఓ లుగా రేణుక, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ డబ్ల్యూ ఓ గోపాల్, ఉపాధ్యాయులు విమల, జ్యోతి, శాంభవి, కవిత, పద్మ, సంతోషి, లక్ష్మి, సునీత, అస్మా, స్వాతి లు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమిషనర్‌ను సత్కరించిన తాజా మాజీ కౌన్సిలర్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07):ఆమనగల్లు మున్సిపాలిటీ కమిషనర్ గా ఇటీవలే బదిలీపై వచ్చిన శంకర్‌నాయక్ ను 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, సోనా జ ఐ ు ం ా ం ల ు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈమేరకు శుక్రవారం స్థానిక పురపాలక శాఖ కార్యాలయంలో వారు కమీషనర్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీసుల నిఘాలో భూ సర్వే

- భూ సర్వేలో మహిళా రైతుల నిరసన
- 110 ఎకరాల 32 గుంటల భూ సర్వే పూర్తి







కొడంగల్ / బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలంలోని లగచర్ల, పోలెపల్లి, హకీంపేట్, పులిచర్లకుంట, ఆర్‌బీ తండాల్లో ఇండస్ట్రీయల్ కారిడార్ కోసం ప్రభుత్వం 1177 ఎకరాల 35 గుంటల భూ సేకరణకు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ఇప్పటికే హకీంపేట్, పోలెపల్లి గ్రామాల్లో భూ సర్వే పూర్తిగా 469 ఎకరాల 64 గుంటల అసైన్డ్ భూముల్లో సర్వేతో అధికారులు సేకరించారు. భూ సర్వేలో భాగంగా శుక్రవారం లగచర్లలో 53 ఎకరాలు, రోటిబండ తండాలో 17 ఎకరాలు, ఆర్‌బీ తండాలో 40 ఎకరాలకు సంబంధించి అధికారులు సిబ్బందితో సర్వే నిర్వహించారు. ఈ క్రమంలో

సర్వే కోసం అధికారులు రోటిబండ తండాకు వెళ్లగా పలువురు మహిళా రైతులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. దీంతో పోలీసులు, అధికారులు వారికి నచ్చజెప్పి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండగా పోలీసుల నిఘాలో సర్వే నిర్వహించారు. లగచర్ల శివారులో 102, 117, 120, 121 సర్వే నెంబర్‌లలో 110 ఎకరాల 32 గుంటల అసైన్డ్ భూముల్లో హద్దులు ఏర్పాటు చేసి సర్వే పూర్తి చేసినట్లు దుద్యాల తహసీల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు.

**పోలీసు బందోబస్తు మధ్య భూ సర్వే**

భూ అభిప్రాయ సేకరణలో నవంబరు 11న లగచర్లలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడి నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేశారు. భూ సర్వేలో నలుగురు సీఐలు, 8 మంది ఎస్ఐలతో పాటు 200 మందికిపైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కుల్కచర్లలో అక్రమంగా ఇటుక తయారీ...



అక్రమంగా నిల్వ చేసిన కలప.



ఉచిత విద్యుత్ దుర్వినియోగం.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07):కుల్కచర్ల మండలంలో పదుల సంఖ్యలో ఇటుక బట్టీలు ఎటువంటి అనుమతులు లేకుండా వెలిసినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. బట్టీలను ఏర్పాటు చేయాలంటే పట్టా భూముల్లో కాకుండా.. నాలా అనుమతి(కమర్షియల్ ల్యాండ్) తీసుకున్న ఇతర ప్రదేశాల్లో మాత్రమే చేయాలి. కుల్కచర్ల మండలంలో ఇవేమీ పట్టని ఇటుక వ్యాపారులు రైతులకు ఎంతో కొంత ఇచ్చి వారి పట్టాభూముల్లో ఏర్పాటు చేస్తున్నారు. పంటలు సాగు చేసుకునే రైతులను మభ్యపెట్టి వారి పంటపొలాల నుంచి మట్టిని తీసుకుంటూ ఇటుకలు తయారు చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని చెరువుల్లో అక్రమంగా మట్టిని తవ్వుతూ ఇటుకల తయారీకి ఉపయోగిస్తుండటం కనిపిస్తుంది. ముఖ్యంగా మండలంలోని అంతారం, కుల్కచర్ల గ్రామ శివారులో ప్రధాన రహదారి పక్కన ఇటుక బట్టీని నిర్వహిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇక్కడ బట్టీల నిర్వహణ కొనసాగుతుంది. ఇటుక బట్టీని కాల్చేందుకు హరితహారం చెట్లను విచ్చలవిడిగా నరికి కాలుస్తున్నారు. ఆ సమయంలో వెలువడే పొగతో వాహనదారులు ఇబ్బందులకు గురువుతున్నారు. వ్యవసాయానికి ఉపయోగించే ఉచిత విద్యుత్తును వాడుకుంటున్నారు.

★ఎటువంటి అనుమతులు లేవు......

ఇటుక బట్టీ ఏర్పాటు చేయాలంటే పరిశ్రమలశాఖ, మైనింగ్, రెవెన్యూ, కార్మికశాఖ, రవాణశాఖ, విద్యుత్తుశాఖ, తదితర శాఖల నుంచి అనుమతులు తీసుకొని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కుల్కచర్ల మండలంలో లో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల్లో ఇవేవీ కనిపించవు. పట్టాభూముల్లో ఏర్పాటు చేయటమే కాకుండా స్థానికంగా అందుబాటులో ఉండే వనరులన్నీ ఉపయోగించుకుంటూ కొనసాగిస్తున్నారు. ఏళ్లుగా వ్యాపారం కొనసాగుతున్నా.. అధికారులు చూసీచూడనట్లు 'మామూలు'గా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అడవి శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. వీటిల్లో ఏ ఒక్క అనుమతి లేకున్నా సదరు నిర్వాహకులపై చర్యలు తీసుకోవటంతో పాటు, బట్టీలను సీజ్ చేసే అధికారం మండల రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ ,అధికారులు ఉన్నా ఇప్పటివరకు ఒక్క బట్టీపై చర్యలు తీసుకోలేదు. గ్రామస్థాయిలో ప్రత్యక్షంగా బహిరంగంగా వ్యాపారం కొనసాగుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ప్రభుత్వం వ్యవసాయం కోసం 24గంటల పాటు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తుంటే.. ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహించే వారు మాత్రం ఉచిత విద్యుత్తును తమ వ్యాపారానికి వాడుకుంటున్నారు. ఇటుక బట్టీ నిర్వహణకు నీరు అధికంగా అసవరం ఉంటుంది. పట్టా భూముల్లో ఉండే వ్యవసాయ బోరుబావుల నుంచి పైపులు వేసుకొని ఉచిత విద్యుత్తును వాడుకుంటున్నారు. ఇటుకబట్టీల వద్ద ఉచిత విద్యుత్తు చౌర్యం జరుగుతున్నా విద్యుత్తుశాఖ అధికారులు అటువైపు కూడా చూడరని, రైతులు ఆరోపిస్తున్నారు. బిల్లులు చెల్లించని రైతుల మోటార్ల కనెక్షన్లు తొలగించే అధికారులు, విద్యుత్తు చౌర్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవటం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

## ఎటువంటి అనుమతులు తీసుకోలేదు...

### తహసిల్దార్ మురళీధర్



ఇటుక బట్టీల నిర్వహణ కోసం రెవెన్యూశాఖ తరఫున ఎటువంటి అనుమతులు జారీ చేయలేదు. పట్టా భూముల్లో ఏర్పాటు చేయరాదు. అటువంటి వాటిలో ఏర్పాటు చేస్తే పరిశీలన జరిపి చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ఉల్లంఘించి ఏర్పాటు చేసిన బట్టీలను పరిశీలించేలా ఆదేశాలు జారీ చేస్తాం. నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పింఛన్ డబ్బులు ఇవ్వలేదని నానమ్మ పై మనవడు దాడి...

▶▶ వృద్దురాలి కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు ▶▶ దాడి చేసిన మనుమడుపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు



మనువడి చేతిలో గాయపడిన నానమ్మ.




నానమ్మపై దాడి చేసిన మనవడు.

తాండూర్ రూరల్,మేజర్ న్యూస్( ఫిబ్రవరి 07):నాన్నమ్మ ఫించన్ డబ్బుల కోసం ఓ మనుమడు పాపం చేశాడు. డబ్బులు ఇవ్వలేదని తలపై దాడి చేసి గాయపరిచాడు. ఈ సంఘటనలో నిందితుడుపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో కేసు వివరాలను వెల్లడించారు. తాండూరు మండలం చెంగోల్ గ్రామానికి చెందిన బైరంపల్లి మాణెమ్మను ఆమె పెద్ద కుమారుడు సుధాకర్ కొడుకు నరేష్ ఫించన్ డబ్బుల కోసం వేధించేవాడు. కొంత కాలం నుంచి ఇదేవిధంగా వేధిస్తున్నాడు.తాజాగా శుక్రవారం ఉదయం మాణెమ్మను మనుమడు నరేష్ ఫించన్ డబ్బులు ఇవ్వాలని వేధించాడు. మాణెమ్మ డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో కోపంతో నరేష్ ఇంట్లో ఉన్న ఇనుపరాడు తీసుకుని ఆమె తలపై, వీపులపై దాడి చేశాడు. తలకు రక్తగాయాలు కావడంతో కిందపడిపోయింది. చుట్టుపక్కల వారు గమనించి విడిపించారు. నరేష్‌ను పట్టుకునేందుకు యత్నించగా వదిలించుకుని పారిపోయాడు. గాయపడిన మాణెమ్మను చికిత్స నిమిత్తం తాండూరులోని ఆసుపత్రికి తరలించారు. మాణెమ్మ చిన్న కుమారుడు వెంకటప్ప ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు. నిందితున్ని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించినట్లు వెల్లడించారు.

# సీఎం సోదరుడిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్

తాండూరు, మేజర్ న్యూస్ :(ఫిబ్రవరి 07): శుక్రవారం రాత్రి హైదరాబాద్ లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనముల తిరుపతి రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి తాండూరులో కొత్తగా నిర్మించిన నూతన గృహప్రవేశానికి మజీద్-ఇ-సాయ్యేదన అలీ ఇఫదా ఇస్లామిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన బిన్ మొహమ్మద్,కల్వ సుధాకర్ తో కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ రియల్ ఎస్టేట్ వ్యాపారి ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు,



# కాంగ్రెస్ నాయకులకు బడ్జెట్ పై అవగాహన లేక మాట్లాడుతున్నారు...

### ★ బీజేపీ జిల్లా కార్యదర్శి సారా జగన్



నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07):పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ జిల్లా కార్యదర్శి సారా జగన్ అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకరానికి ముందడుగే ఈ బడ్జెట్ అని పేర్కొన్నారు. రూ. 12 లక్షల లోపు పన్ను మినహాయింపు, పరిశ్రమల అభివృద్ధి,రైతుల సంక్షేమం కోసం కిసాన్ క్రెడిట్ కార్డ్ లా ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు కల్పించనున్నారని పేర్కొన్నారు. బడ్జెట్ లో తెలంగాణకు వడ్డీలేని రుణ పథకం ద్వారా 1.5 లక్షల కోట్లు,అర్బన్ చాలెంజ్ ఫండ్ కోసం 10000 కోట్లు,ఎంఎస్ఎంఈ ఈ 5 యెండ్లలో 1.5 లక్షలు కోట్లు, ఉపాధి హామీ పథకానికి 86000 కోట్లు,గ్రామీణ సడక్ యోజన కింద 16,600 కోట్లు, ఆసరా పింఛన్ల కోసం 9632 కోట్లు,పట్టణ ప్రాంతాలలో అవాస్ ఇళ్ల నిర్మాణానికి 19,794 కోట్లు,గ్రామీణ ప్రాంతాల్లో అవాస్ ఇళ్ల నిర్మాణానికి 32,426 కోట్లు,అవాస్ ఇంటి రుణ మాఫీకి 3500 కోట్లు కేటాయింపు జరిగింది. దీంతో ఈ బడ్జెట్ పై భిన్న స్పందనలు వినిపిస్తున్నాయి. ప్రజలు స్వాగతిస్తుంటే మిగిలిన పార్టీలు విమర్శలు చేస్తున్నారు.ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందిన, ఉత్తమ భారతదేశాన్ని నిర్మించాలనే నరేంద్రమోడీ ప్రభుత్వ దార్శనికతకు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ అని ఆయన అన్నారు. రైతులు, పేదలు, మధ్యతరగతి, మహిళలు, పిల్లల విద్య, పోషకాహారం, ఆరోగ్యంలో స్టార్టప్ లు, ఆవిష్కరణలు, పెట్టుబడుల వరకు ప్రతి రంగాన్ని,కేంద్ర బడ్జెట్ భారతీయుల ఆకాంక్షలను ఆర్థిక, దేశాభివృద్ధిని ప్రోత్సహించే బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చేలా ఉందని సారా జగన్ పేర్కొన్నారు.

## పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. పథకం ప్రకారం యువతి హత్య






షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): ప్రేమించానన్నాడు.. పెళ్లి కూడా చేసుకుంటానని మాట ఇచ్చాడు.. అతని మాటలు నమ్మిన యువతి ప్రేమలో పడింది.. ఇంకేముంది ఇదే అదునుగా యువతిని శారీరకంగా వాడుకున్నాడు.. యువతి పెళ్లి చేసుకోవాలని అడగడంతో పథకం ప్రకారం హత్య చేసి పరారైన వ్యక్తిని షాద్‌నగర్ పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సిఐ విజయ్‌కుమార్ కేసుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. మద్యప్రదేశ్ రాష్ట్రం, అనూమ్‌పూర్ జిల్లా నింహా గ్రామానికి చెందిన సంజయ్ చంద్ర అలియాస్ సంజయ్ మహార్ 2021 సంవత్సరంలో తన అన్న పనిచేస్తున్న చటాన్‌పల్లి శివారులో ఉన్న ప్రయాగ్ న్యూట్రీ ప్రోడక్ట్స్‌లో ప్యాకింగ్ సెక్షన్‌లో పనికి కుదిరాడు. ఈ క్రమంలో అదే సెక్షన్‌లో పనిచేస్తున్న అనూమ్‌పూర్ జిల్లా మద్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జ్యోతిసింగ్‌తో పరిచయం ఏర్పడింది. పరిచయమైన కొంత కాలానికే తనని ప్రేమిస్తున్నానని , పెళ్లి కూడా చేసుకుంటానని సంజయ్ నమ్మించాడు. అతని మాటలు నమ్మిన జ్యోతి సింగ్ సంజయ్‌తో శారీరక సంబందం పెట్టుకుంది. ఈ క్రమంలో తనను పెళ్లి చేసుకోవాలని సంజయ్ పై ఒత్తిడి తేవడంతో ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలనుకున్నాడు. అనుకున్న ప్రకారం జ్యోతిసింగ్‌ను గత ఏడాది నవంబరు 28న పరిశ్రమలో పని ముగించుకుని ఇంటికి తిరిగి వెలుతున్న సమయంలో తనతో మాట్లాడాలని కల్వర్టు దగ్గరికి ఒంటరిగా రమ్మన్నాడు. అతని మాటలు నమ్మి వెల్లిన జ్యోతిసింగ్‌ను బురధలో తోసి గొంతు నులిమి చంపేసి, ఆమె ఫోన్ తీసుకుని అక్కడి నుండి పరారయ్యాడు. మృతురాలి బందువు రాకేష్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు సాంకేతిక ఆదారాలతో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడి నుండి సెల్ ఫోన్‌ను స్వాదీనం చేసుకున్నారు. శంషాబాద్ డిసిపి బి రాజేశ్ పర్యవేక్షణలో అడీషనల్ డిసిపి రామ్‌కుమార్, ఏసిపి రంగస్వామి ఆద్వర్యంలో పట్టణ సిఐ విజయ్‌కుమార్ , ఎస్ఐలు సుశీల, శరత్ కుమార్, సిబ్బంది నరేందర్, కరుణాకర్, మహేవ్, రఫీలు కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహరించారని, వారికి తగిన రివార్డులను ఉన్నతాధికారుల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.

# బోగస్ ఓట్లపై ప్రస్తావిస్తే వ్యక్తిగత విమర్శలా

- అచ్చంపేటలో జెడ్పిటిసిగా పోటీచేసి ఇక్కడ స్థానికుడె లా అయ్యావ్
- షాద్‌నగర్ పట్టణంలో 300 గజాల స్థలం ఎక్కడిది
- బీఆర్ ఎస్ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మెన్ రాజావరప్రసాద్ రావు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన పలు విషయాలపై స్పందిస్తూ ప్రతిపక్ష పార్టీ తరపున బోగస్ ఓట్ల ప్రస్తావనపై స్పందిస్తే ఖబర్దార్ అంటూ కొంత మంది నాయకులు విరుచుకుపడటాన్ని బీఆర్ ఎస్ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మెన్ రాజావరప్రసాద్ రావు తప్పుపట్టారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్ల గల్లంతు విషయంలో ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. కాంగ్రెస్ గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ గా చలామణి అవుతున్న రఘు నాయక్ అలియాస్ చక్రూనాయక్ స్థానికత ఎక్కడో ముందు తేల్చాలన్నారు. అచ్చంపేట మండలానికి చెందిన రఘు అలియాస్ చక్రూనాయక్ గత జెడ్పిటిసి ఎన్నికల్లో అచ్చంపేటలో పోటీ చేసి చిత్తుగా ఓడిపోయారన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన రఘుకు షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వభూమి సర్వే నెంబరు 171 లో 150 గజాల ఇంటి స్థలం ఎలా తీసుకున్నారని, ఆ తరువాత 300 గజాల స్థలాన్ని ఆక్రమించగా దానికి ఎవరు ఎలా క్రమబద్ధరీకరించారని ప్రశ్నించారు. డిల్లీలో కాంగ్రెస్ , గల్లీలో కాంగ్రెస్ ఉన్నప్పుడే ఎవరికీ భయపడలేదన్నారు. స్థానికత ఆధారంగానే ప్రాదేశిక నియోజకవర్గాల్లో ఎన్నికలు ఉంటాయని, జెడ్పిటిసిగా అచ్చంపేటలో పోటీ చేసిన రఘు నాయక్ ఏ స్థానికత ఆధారంగా షాద్‌నగర్ పట్టణంలో ఇంటి స్థలం పొందాడని ప్రశ్నించారు. షాద్‌నగర్ ప్రాంతంలో సుధీర్ఘకాలంగా జర్నలిస్టుగా పనిచేసిన శేఖర్ రె డ్డికి ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించగా అతను బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్‌కు వెల్లగా అతని ఇంటి స్థలాన్ని కూడా రఘు నాయక్ అలియాస్ చత్రు నాయక్ కబ్జా చేశాడని ఆరోపించారు. పొద్దున లేచించి మొదలు ప్రతి పక్షాలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న రఘు నాయక్ వెంట స్థానిక నాయకుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ బాబర్ అలీఖాన్ ఉంటున్నార ని, అలాంటి వారి పక్కన కూర్చోవడానికి ఆలోచించాలన్నారు. బోగస ఓట్ల విషయంలో అదికారంలో వారి ప్రభుత్వమే ఉందని ఎలాంటి విచారణనైనా చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు వాహేద్ గోరి, చీపిరి రవి యాదవ్, పిల్లి శేఖర్, గుండు అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటనిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్
- కాంగ్రెస్ పాలనలోనే బీసీలకు న్యాయం
- 42 శాతం రిజర్వేషన్ హర్షణీయం
- సీఎం రేవంత్‌రెడ్డి,భట్టి విక్కమార్క,మహేష్ గౌడ్, పొన్నం ప్రభాకర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 07): ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ అమలుకు తీర్మాణం చేసినందుకుగాను శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ మహేష్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ...భారతదేశ చరిత్రలో ఫిబ్రవరి 5 వ తేది సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ దినంగా నిలచిపోతుందని అన్నారు. బడుగుబలహీన వర్గాలకు ఏపార్టీ చేయలేనంత సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేర్చిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల




కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్,గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె కుమార్,సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, బుక్క పాండురంగారెడ్డి,ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షుడు ప్రభాకర్, బంటారం శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, ప్రశాంత్, మహేందర్, శ్రీకాంత్, ప్రవీణ్, సల్మాన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విజయం వెనుక రమాబాయి కృషి

## –మహిళలు, యువతులు రమాబాయి ఆదర్శంగా తీసుకోవాలి : సున్నపు ప్రవీణ్, బేగరి ప్రభాకర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 7)፡ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విజయం వెనుక మాతా రమాబాయి కృషి ఎంతో ఉందని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్ అన్నారు. మాతా రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మాతా రమాబాయి తన జీవితాన్ని త్యాగం చేసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు వెన్నుదన్నుగా నిలిచిందని, అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవల్లో రమాబాయి పాత్ర ఎనలేనిదన్నారు. నేటితరం మహిళలు, యువతులు రమాబాయి అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని, జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. అంబేద్కర్ చదువులకు డబ్బులు అవసరం ఉంటే కుమారుని ఆరోగ్యం బాగాలేని సమయంలోనూ అంబేద్కర్ చదువుకు డబ్బులు పంపించి చదువులు కొనసాగించేలా చొరవచూపిన గొప్ప త్యాగశీలి అన్నారు. బాబా సాహెబ్ చేపట్టిన ఉద్యమంలో ఎక్కడ ఆటంకాలు కలుగకుండా సహకరించిన గొప్ప మహిళ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్, నియోజకవర్గం అధ్యక్షులు ఏర్పుల యాదగిరి, చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు కావలి గణేష్, సంఘం సభ్యులు బేగరి సత్తయ్య తదితరులు ఉన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం రామాబాయి అంబేద్కర్

## సమతా సైనిక్ దళ్ మండల అధ్యక్షుడు దేశమల్ల క్రిష్ణ



షాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 07 ) షాబాద్ మండల కేంద్రంలో రమబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ మండల అధ్యక్షుడు దేశ మళ్ళ క్రిష్ణ మాట్లాడుతూ...త్యాగానికి ప్రతిరూపంగా రమాబాయి అంబేద్కర్ నిలిచిందని అన్నారు. రమ బాయి తన జీవిత భాగస్వామి ఎంత ఎత్తుకు ఎదిగినా తను మాత్రం వొదిగే వుంది.అంబేద్కర్ విదేశాలకు వెళ్ళినప్పుడు ఆర్థిక పరిస్థితి బాగా లేనందున పేడ ఎత్తి పిడకలు అమ్మిన ధైర్యశాలి.సమాజ నిర్మాణానికి తన కుమారుని ప్రాణాలను సైతం లెక్కచేయని మహానియురాలు రామభాయి అని అన్నారు.

# ఓక్రెడ్జి స్కూల్ విద్యార్థులు ఉన్నత పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందజేత




మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7)፡ మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వం ఉన్నతపాఠశాల విద్యార్థులకు మణికొండ బిఆర్‌ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో ఓక్రెడ్జ్ స్కూల్ విద్యార్థులు అర్జున్, రిత్విక్, దివాన్ష్‌లు క్రీడలపై అవగాహన కల్పిస్తూ అందరూ కలిసి కట్టుగా ఆడుకోవడానికి క్రికెట్‌కిట్, వాలిబాల్, పుట్‌బాల్, చెస్, క్యార మ్, బ్యాడ్మింటన్ రాకెట్లు పలు క్రీడా సామాగ్రితో పాటు ఒక సైకిల్‌ని అందజేశారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ నిరంజన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులలో మండల స్థాయిలో ఉన్నారని, దాంతో పాటు వివిధ టోర్నమెంట్‌లో సాత్వికా నిహారి, హరినాథ్‌రెడ్డి, భరత్, చంద్రమోహన్, రమేష్, దిపికా, జస్వంత్ జాయ్, శివగణేష్, వరుణ్, దణేష్, చంద్రమోహన్, మల్లికా టీమ్, చరణ్ వెంకట్‌రెడ్డి పలు స్థానాలలో గెలచి బహుమతులు గెలుచుకున్నారని పి.టి. మాస్టర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, ముత్తంగి లక్ష్మయ్య, మాల్యాద్రి నాయుడు, అందెలక్ష్మణ్‌రావు, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, బుద్దొలు బాబు, రాఘవేందర్, యాలల కిరణ్, ఆరిఫ్, సుమ నళిని, అన్ను, బిందు, రేఖ, మహేందర్, శ్రీనివాస్ చారి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ హయాంలోనే ప్రతి రోడ్ల సౌకర్యం




జిల్లేడు చౌదరి గూడ,మేజర్ న్యూస్, ఫిబ్రవరి7: బీ ఆర్ ఎస్ హయాంలో నే జిల్లేడు చౌదరి గూడ మండలంలోని అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు వేయడం జరిగిందని మాజీ ఎంఎల్‌ఏ అంజయ్య యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 60 ఏళ్లలో కాంగ్రెస్, తెలుగు దేశం నాయకులు అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. తమ పదేళ్ల కాలంలో మాటలు తక్కువ పనులు ఎక్కువ చేశామని అన్నారు. ప్రతి పల్లెకు, పట్టణానికి సీసీ రోడ్లు అంతర్గత మురుగు కాలువ లు, వైకుంఠ ధామాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. తాండలను గ్రామ పంచాయతీలు చేశామని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు పెద ప్రజలకు పంచడం జరిగిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న మాటలు సారి కావని అన్నారు. సమావేశంలో మండల అధ్య క్షుడు హఫీజ్ ,శ్రీధర్ రెడ్డి, మీదిగడ్డ బాబురావు, ప్రమోద్ రావు, జబ్బార్, అజ్మరీ, కోనేరి నర్సింగ్ రావు, రామచంద్రయ్య, గొల్ల వెంకటయ్యలు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

## కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07) : కార్మికులకు నిరంతరం అండగా నిలుస్తూ వారి సంక్షేమానికి అన్నివిదాల సమాయ సహకారాలు అందిస్తానని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఎంపి శేషయ్య నగర్‌లో టూవీలర్ మెకానిక్ అసోషియేషన్ డివిజన్ కమిటీ 15 వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా ముందుగా జెండా ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోనే మొదటి టూ వీలర్ మెకానిక్ అసోషియేషన్‌గా నిలవడం సంతోషకరంగా ఉందన్నారు. ఇక్కడ ప్రారంభమైన సంఘాన్ని ఆదర్శంగా తీసుకుని 2023లో హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరితో పాటు రంగారెడ్డి జిల్లాలోని అన్నిసంఘాలను కలుపుకుని హెచ్‌ఎమ్‌ఆర్‌గా రూపాంతరం చెందిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెకానిక్‌లను ఏకం చేసి వారికి అండగా నిలిచేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టూవీలర్ మెకానిక్‌లు పాల్గొన్నారు.

## రాంకీ సంస్థ సౌజన్యంతో......చీర్యాల గ్రామ ప్రజలకు మూడు కొత్త వాటర్ ప్లాంట్లు...





కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 07):గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు రాంకీ సంస్థ సౌజన్యంతో రోడ్ నం.6 అంబేద్కర్ క్లబ్ వద్ద, రోడ్ నం.24, పార్క్ స్థలంలో రెండు కొత్త వాటర్ ప్లాంట్లు ప్రారంభించబడ్డాయి. త్వరలో ఆంజనేయ స్వామి గుడి వద్ద మరొక ప్లాంట్ ప్రారంభం కానుంది.ఐదు రూపాయల కాయిన్ వేస్తే 20 లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు లభించే వీలుండగా, అదనంగా సెన్సార్ కార్డుల ద్వారా కూడా నీటి పంపిణీకి ప్రత్యేకమైన సదుపాయం కల్పించబడింది. ఈ వినూత్న వ్యవస్థ ప్రజలకు మరింత సులభతరం చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తిరుమల రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు రాం రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కీసర మండల అధ్యక్షుడు కోల కృష్ణ యాదవ్, కె. విజయ్ కుమార్ యాదవ్, కె. మల్లేష్ యాదవ్, సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి, ఆర్. వెంకట్ రెడ్డి, సింగిరెడ్డి శశిధర్ రెడ్డి, సి. అరుణ్ కుమార్, కె. నరసింహ యాదవ్, ఆర్. సుమన్ రెడ్డి, కె. నవీన్ యాదవ్, ఈ. శ్రీనివాస్, యం. లక్ష్మీనారాయణ గౌడ్, సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, కె. ప్రభు యాదవ్, బి. మధు యాదవ్, కె. బాలరాజు యాదవ్, యం. శివ గౌడ్, ఈ. కొండల్ తదితర గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై, ఈ కార్యక్రమాన్ని మరింత ఘనతను చేకూర్చారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ ఈ వాటర్ ప్లాంట్లను సద్వినియోగం చేసుకుని, స్వచ్ఛమైన తాగునీటిని పొందాలని కోరారు.రాంకీ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ నీటి ప్లాంట్లు గ్రామ అభివృద్ధికి మరొక ముందడుగు కానున్నాయి.

## సీసీ రోడ్డు రోడ్డు పనులు ప్రారంభం : తాండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జె.నాగప్ప



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07): జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి తాండూరు మండలంలోని వివిధ గ్రామాలకు నిధులను మంజూరు చేసినది.అందులో భాగంగా తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో కురువ శ్రీశైలం ఇంటి నుండి ఈడికి పద్మమ్మ ఇంటి వరకు ఈడికి పద్మమ్మ ఇంటి నుండి హనుమానం దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులను తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే నాగప్ప, గౌతపూర్ గ్రామ యువ నాయకులు రామచంద్రారెడ్డి, రస్నం మల్ రెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో ఇప్పటివరకు గౌతపూర్ గ్రామానికి 35 లక్షల రూపాయలు మంజూరు చేశారని గతంలో ఎస్సీ కాలనీ గోపనపల్లిలో 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టామని, అదేవిధంగా గౌతాపూర్ గ్రామం బీసీ కాలనీలో 10 లక్షల రూపాయలు కోపనపల్లిలో ఐదు లక్షలతో సిసి రోడ్డు పనులు చేపడుతున్నమని పేర్కొన్నారు. రాబోయే కాలంలో పి ఎస్ సి కాలని లో రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం చేపడుతోందని తెలిపారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లు శుభ్రంగా ఉండే విధంగా ప్రభుత్వంలో ఉన్న మంత్రులతో మాట్లాడి తాండూరు నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకొస్తున్నాడని వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి శ్రీనివాస్, జె రాములు, జే దస్తప్ప, జి మల్లేశం, గ్రామ యువకులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07 ): చౌడాపూర్ మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో విడుదలైన 10 లక్షల సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు చెవ్వ యాదయ్య,ఉపాధ్యక్షులు ఎరుకలి యాదయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, బిసి సెల్ అధ్యక్షులు లింగం, రషీద్,వెంకట్, హనుమంత్, చెన్నయ్య,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

▶▶ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

▶▶ లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 7 (మేజర్‌న్యూస్): బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో కలిసి 36 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. పేదింటి ఆడపడుచులకు సీఎం రేవంత్‌రెడ్డి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ సహాయం అందిస్తూ మేనమామ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజాపాలనలో అన్నీ వర్గాల అభ్యున్నతే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయం అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, నర్సిములునాయుడు, కిష్టప్ప, మల్లేశ్, దేశ్యానాయక్, న్యాయవాది సంతోష్, భీమయ్యగౌడ్, నార్యానాయక్, సంతోష్‌నాయక్, కరీం, మోయిన్‌పటేల్, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి చౌరస్తాలో రోడ్డు ప్రమాదం...



**తల్లి, కొడుకు పరిస్థితి విషమం**

కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 07):కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నాగారం మున్సిపల్ రాంపల్లి చౌరస్తాలో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాంపల్లి దాయార గ్రామానికి చెందిన కందాడి ధనలక్ష్మి తన కొడుకుని వెంట తీసుకుని ఈసీఎల్ వెళ్తుండగా, ఆమె ప్రయాణిస్తున్న బైక్ టైర్ స్కిడ్ కావడంతో లారీ ట్యాంకర్ కింద పడిపోయారు. ప్రమాదంలో తల్లి, కొడుకు తీవ్రంగా గాయపడ్డారు. తలకు బలమైన గాయాలవడంతో హుటాహుటిన కేర్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సరసమైన ధరలకు ప్రజలకు మందులు దొరుకుతాయి

▶▶ మెడిప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్



మేడిపల్లి ,మేజర్ న్యూస్( ఫిబ్రవరి 07)ః సరసమైన ధరలకే మెడిప్లస్ మెడికల్ స్టోర్ లో అన్ని రకాల మందులు ప్రజలకు దొరుకుతాయని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,ఐదవ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడిగే స్వాతికృష్ణగౌడ్ లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఐదవ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడిప్లస్ మెడికల్ స్టోర్ ను వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎంపల్ల అనంతరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కె వి గౌడ్, ప్రభుగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత...

★మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)ః ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో వీరాంజనేయ స్వామి 64వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్రభూపాల్ రావు, అనంతయ్య, ఆర్. వెంకట్, కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## రమాబాయి అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు**



కొడంగల్, ఫిబ్రవరి 7 (మేజర్‌న్యూస్): త్యాగమూర్తి రమాబాయి అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు అన్నారు. శుక్రవారం కొడంగల్‌లో రమాబాయి అంబేడ్కర్ 127వ జయంతి సందర్భంగా అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతీ ఒక్కరూ ఆమె అడుగు జాడల్లో నడుస్తూ ఇళ్లలో రమాబాయి, అంబేడ్కర్ ఫోటోలు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, మల్లమ్మ, భారతి, కృష్ణవేణి, సరస్వతి, శోభ, శిరీష, అంజమ్మ, వెంకటమ్మ, పద్మ, అంజమ్మ, శాంతమ్మ, నర్సమ్మ, లక్ష్మీ, కేశవ్, ఆశమ్మ, కిష్టమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# నూతన సి.ఐ వేణుగోపాల్‌రావుకు వివిధ పార్టీల నేతల సత్కారం






మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): మాడ్గుల మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన టి. వేణుగోపాల్‌రావును గురువారం మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, సుద్ధపల్లి మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, బిఆర్‌ఎస్ సీనియర్ నాయులు పాలకూర్ల రాజుగౌడ్, రెడ్డి కృష్ణారెడ్డి, భట్టు ధర్మారెడ్డి, తదితరులతో కలిసి బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు గౌని లాలయ్యగౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈసందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వారు సి.ఐ వేణుగోపాల్‌రావును శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గుడితాండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాట్రావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో మాజీ వార్డుసభ్యులు తిరుపతినాయక్, సక్రునాయక్, రాజునాయక్, స్థానిక నాయకులు మధునాయక్, హనుమానాయక్, పాండునాయక్, రాజునాయక్ తదితరులు శుక్రవారం సి.ఐ వేణుగోపాల్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ , నేరాల అధుపులో పోలీసుశాఖ ఎలాంటి అలసత్వానికి తావులేకుండ నిస్పక్షపాతంగా, నిక్కచ్చిగా వ్యవహరించాలని కోరారు.

# చిన్నారుల ఆరోగ్య ఎదుగుదలకు నులిపురుగు నివారణ మాత్రలు తప్పనిసరి

★నెల 10న జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బందికి అవగాహన సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07):పుట్టిన ప్రతి శిశువు శారీరకంగా, మానసికంగా వయసుకు తగ్గ బరువుతోఆరోగ్యంగా ఎదిగేందుకు నులిపురుగు నివారణ మాత్రలు తప్పనిసరి అని మాడ్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ అన్నారు. చిన్నారుల ఆరోగ్య ఎదుగుదలను కాంక్షించి ప్రభుత్వం ఈనెల 10న జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మాడ్గుల పిహెచ్‌సిలో నులిపురుగు నివారణ మాత్రల పంపిణీపై వైద్యసిబ్బంది,ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మోహన్ మాట్లాడుతూ యేడాది వ యసున్న చిన్నారులు మొదలు 19యేండ్లలోపు వారందరికి ఆల్బెండాజోల్ మాత్రలు మింగించాలన్నారు. ఈ మాత్రల వలన ఎలాంటి దుష్పరిణామాలు ఉండవని, ఆల్బెండాజోల్ మాత్రలు మింగించడం వల్ల చిన్నారుల కడుపులో న్న నులిపురుగులు నిర్మూలించబడతాయని, రక్తహీనత తగ్గి ఆరోగ్యంగా, చురుకుతనంతో ఎదుగుతారని ఆయన వివరించారు. యేడాది నుండి రెండేళ్ళ వయసున్న చిన్నారులకు సగం మాత్ర, 2 నుండి 19యేండ్లలోపు వారికి 1 మాత్ర చొప్పున మింగించాల్సి ఉంటుందని డాక్టర్ మోహన్ తెలిపారు. ఈనెల 10న మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీని చేపట్టడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈనెల 10న పాఠశాలలకు గైర్హాజర్ అయిన చిన్నారులకు ఈనెల 17న ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది దయాకర్, మనోహర్‌రెడ్డి, ఏఎన్‌ఎమ్‌లు , ఆశా కార్యకర్తలు, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా నిలుస్తుంది, శ్రీనివాసచారి కుటుంబానికి అండగా ఉంటాం : బట్టు శ్రీనివాస్

యాచారం, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 7 ): పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారికి తోడుగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ముమ్మిడి శ్రీనివాస్ చారి మరణించడంతో ఆయన అంత్యక్రియలకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ శ్రీనివాస్ చారి కుటుంబానికి అండగా నిలుస్తుందని, తను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కుటుంబ సభ్యులను ఓదారుస్తూ తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని, ఆపద అన్నవారికి అండగా నిలుస్తుందని, పేదరిక నిర్మూలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ మాల్ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య, కొప్పుల వెంకటేష్ గౌడ్, దర్శనం రాజు, క్యారెంగే శంకర్ ముదిరాజ్, గణేష్ గౌడ్, నరసింహ, దూసరి శివకుమార్, దేరంగుల శివలింగం పాల్గొన్నారు.



# పామెనలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన

-గ్రామాలను కాపాడేందుకు గ్రామ దేవతలు -మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 7)ః చేవెళ్ల మండలంలోని పామెన గ్రామంలో మైసమ్మ, దుర్గమ్మ,సరోజినమ్మ దేవతల విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం గ్రామస్థులు, భక్తులు, రాజకీయ నాయకులు అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల విగ్రహా ప్రతిష్టాపన సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో 3రోజుల పాటు పండుగ వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం హాజరై పూజలు చేశారు. ఈసందర్భంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, గ్రామ మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.... గ్రామాలను కాపాడేందుకు గ్రామ దేవతలు కొలువుదీరుతారని తెలిపారు. గ్రామంలో 2రోజుల పాటు బోనాలు, పలు పూజ కార్యక్రమాలు జరుగుతాయని, గ్రామస్తులు, ప్రజలు, భక్తులు ఉత్సహాలకు సహకరించి పార్టీలకతీతంగా పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఆధ్యాత్మికచింతన అలవర్చుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సరళవిజయ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, వెంకటేష్‌ముదిరాజ్, నాయకులు ఎర్ర గోపాల్, కృష్ణమోహన్, నరేందర్‌రెడ్డి, మల్గారి వైభవ్‌రెడ్డి, కృష్ణాగౌడ్, గ్రామస్తులు, భక్తులు ఉన్నారు.

# లేఔట్ చేసి పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 07):గత 16 సంవత్సరాల నుండి గూడుకోసం పోరాటం చేస్తున్న పేదలకు సర్టిఫికెట్లు ఇచ్చి స్థలాలు చూపించకుండా కాలయాపన చేసారని, లే ఔట్ చేసి పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత అధికారులు తీసుకోవాలని సీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రాంచందర్ కోరారు. శుక్రవారం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో మండ లంలోని 788, 107 సర్వేనంబర్లలో ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే చేయించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు నిర్లక్షం చేశాయని, ఇప్పుడైన అధికారులు ప్రత్యేక చొరవతీసుకుని పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్, బుడ్డీరపు శ్రీనివాస్, గాదె సత్తయ్య, రాయికంటి శేఖర్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# కబ్జాలు చేస్తే కఠినచర్యలు తప్పవు

***మొదటిపేజీ తరువాయి...***

తుక్కుగూడ మున్సిపాలిటిలో చెరువులు,కుంటలు కబ్జాకు గురవుతున్నట్లు స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని తెలిపారు.ఫిర్యాదు మేరకు తాము వీటిని పరిశలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో చాలమంది రియల్టర్లు వెంచర్లు వేసి కంఫౌండ్ వాల్స్‌ను నిర్మించి కబ్జా చేసినట్లు గుర్తించామని ఈసందర్భంగా తెలిపారు.ముఖ్యంగా సూరం చెరువు 60 ఎకరాల విస్తీర్ణం ఉండాల్సింది, ప్రస్తుతం సుమారు 38 ఎకరాలు మాత్రమే ఉందన్నారు. మిగిలిన చెరువు భూమిని పాత టోఫోషిట్ల ఆధారంగా భౌగోళిక సరిహద్దులు ఏర్పాటు చేస్తమన్నారు.దీనితో పాటు ఈ చెరువు 20 ఎకరాలకు పైగా భూమిని పునరుద్ధరిస్తామన్నారు. కబ్జా చేసిన ఎంతటి వారినైన వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలను కాపాడానికి రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల అధికారులతో చర్చిస్తామని కమీషన్ తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ రుద్యానాయక్, ఏఈలుగోవిందఖ, నాగరాజు, హైడ్రా సిఐ తిరుమలేష్, ఆర్ఐ స్వర్ణకుమారి, ఆయా పార్టీల నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు లో రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత దేశంలోని బడుగు బలహీన వర్గాల్లో ప్రజల కోసం భవిష్యత్తును ఆలోచన చేసి భారత రాజ్యాంగ నిర్మాణంలో పరోక్షంగా ఉపయోగపడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు రమాబాయి అంబేద్కర్ అండగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ చెస్ అకాడమీ అధ్యక్షులు మీసాల రమేష్, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి వెంకటాపురం శివ, టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర కోఆర్డినేటర్ సుదర్శన్, బిఎస్.పి పార్టీ నాయకుల ధన్నారం బాలు, యాదగిరి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07) : జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన శుక్రవారం కేశంపేట మండలంలో వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం వివ రాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన శివారెడ్డి శుక్రవారం ఉదయం తన వ్యవసాయ పొలంలోని షెడ్డులో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయాన్నే వ్యవసాయ పొలానికి వెల్లిన శివారెడ్డి కుమారుడు తండ్రి చనిపోయి ఉండటాన్ని గమనించి తన తల్లికి ఫోన్‌ద్వారా సమాచారం అందించాడు. కాగా తరచూ శివారె డ్డి మద్యం తాగి ఇంట్లో గొడవపడేవాడని, శుక్రవారం ఉదయాన్నే నిద్రలేచి బయటకు వెలుతున్న శివారెడ్డిని అతని భార్య నీలవేణి ఎక్కడికి వెలుతున్నావు అని అడుగగా ఆమెతో గొడవపడి బయటకు వెల్లిపోయాడు. ఇంట్లో ఉదయాన్నే జరిగిన గొడవను మనసులో పెట్టుకుని పొలంవద్దకు వెల్లి షెడ్డుకు ఉరివేసికుని మృతి చెందాడు. మృతుడి భార్య నీలవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కేశంపేట పోలీసులు తెలిపారు.

# నూతన బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ని సన్మానించిన జూపల్లి నరేష్, తడిసిన సూర్య శేఖర్ రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి 07):మేడ్చల్ రూరల్ జిల్లా నూతన బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బుద్ధి శ్రీనివాస్ ని జూపల్లి నరేష్, నాగారం మున్సిపాలిటీ కార్యదర్శి తడిసిన సూర్య శేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సూర్య శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..... బీజేపీ పార్టీ అధికారంలో లేకున్నా సంవత్సరాలుగా నిస్వార్థంగా సేవలు అందించిన కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారందరికీ అండగా ఉండాలని, వారి శ్రమకు తగిన గౌరవం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, కొత్త జిల్లా అధ్యక్షుడికి తమ మద్దతును ప్రకటించారు.

# తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి... స్లీప్ థెరప్యూటిక్స్ క్లినిక్ ప్రారంభం






హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, యాంత్రిక జీవనం కారణంగా, చాలా మంది తమకు తెలియకుండానే నిద్ర లేమి సమస్యలతో బాధపడుతున్నారు, దీని పై అవగాహన లేమి వలన అందుబాటులో ఉన్న చికిత్సల గురించి కూడా తెలియదని స్లీప్ థెరప్యూటిక్స్ వ్యవస్థాపకురాలు, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ స్లీప్ స్పెషలిస్ట్ డాక్టర్ హర్షిణి ఎర్రబెల్లి అన్నారు.

స్లీప్ థెరప్యూటిక్స్ అనేది అత్యాధునిక, ప్రత్యేక వైద్య సదుపాయాలతో కలిగియున్నది ఇందులో గురక, నిద్రలేమి, పగటిపూట నిద్రపోవడం,నిద్రలో నడవడం వంటి వివిధ నిద్ర రుగ్మతలతో బాదపడుతున్న వారికీ సమగ్ర చికిత్సను అందిస్తుంది. స్లీప్ థెరప్యూటిక్స్ మొదటి బ్రాంచ్ జూబ్లీ హిల్స్ లో స్థాపించమని, తమ రెండో బ్రాంచ్ ను శుక్రవారం కూకట్ పల్లి లో ప్రారంభిస్తున్నామని ఈ తరహా సెంటర్ తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటిదని, డాక్టర్ హర్షిణి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఫ్లోరెన్స్ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ డాక్టర్ లోరెంజో కార్బెట్టా, బోలోగ్నా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ డాక్టర్ పియరో కాండోలి పల్మోనాలజీ నిపుణులు హాజరై స్లీప్ థెరప్యూటిక్స్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వ్యక్తి ఆరోగ్యానికి నిద్ర ఎంతో కీలక పాత్రను పోషిస్తుందని, మధుమేహం, రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, అల్జీమర్స్ వంటి వ్యాధులకు నిద్ర లేమి సమస్య కారణం కావొచ్చని వారు వివరించారు. అత్యాధునిక స్లీప్ లాబొరేటరీలను కలిగి ఉన్న అత్యాధునిక స్లీప్ సెంటర్ స్థాపించినందుకు వారు డాక్టర్ హర్షిని అభినందించారు.నిద్రలేమి సమస్యల పై అవగాహన పెంపొందించడంతో పాటు రోజువారీ జీవితంలో ఇది చూపే గణనీయమైన ప్రభావాన్ని అందరికి వివరించి అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్యం పై ప్రచారం నిర్వహించి ఈ సమస్యలతో బాధపడుతున్న వారికి సరైన వైద్యం అందించాలనే ముఖ్య ఉద్దేశం తో ఈ సెంటర్ ను ప్రారంభించానని డాక్టర్ హర్షిణి స్పష్టం చేశారు.

అనంతరం మాజీ ఎంపీ బోయనపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ,నిద్ర సమస్యల గురించి అవగాహన లేకపోవడం ఒక ప్రధాన సామాజిక సవాలుగా మిగిలిపోయిందని,అవగాహన సాంకేతిక పురోగతి రెండింటినీ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. నిద్ర రుగ్మతల వల్ల కలిగే సామాజిక పరిణామాలు, గురక విడాకులకు సైతం దారితీసిన సందర్భాలు, ట్రాఫిక్ ప్రమాదాలకు కూడా కారణమైందని అయన గుర్తుచేశారు.

# జెల్దివిద్యాధర్ ప్రేమకవిత్వం 'కోహినూరు'!




ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్ న్యూస్ : ప్రేమంటనే గొప్ప భావనావెల్లువ. దానికి కవిత్వం తోడైతే ఎలా ఉంటుంది?! బం గారానికి తావి అబ్బిన్నట్లు ఉంటుంది కదా! అదే డాక్టర్ జెల్ది విద్యాధర్ రాసిన ప్రేమకవిత్వం 'కోహినూరు'. కమ్యునిజం పరి మళంతో ఉన్న అభ్యు దయం, దానికితోడు అంబేద్కరిజం, సామాజిక రుగ్మతలపై స్పందించి అక్షరీకరించే అలవాటు. జీవన యానంలో మంచి ఉద్యోగం దానికితోడు మంచి వ ం న సు. క వి త్వ పు మెళకువలు తెలుసు, విమల సాహితీ అనే ఓ సాహితీ సంస్థ వ్యవస్థాపకులు. ఇంకేమందు 'జెల్ది' కలం నుండి పదునైన కవిత్వం ఎలా కారుండా ఉండగలదు?! అలవోకగా అలా పేజీలు తిరగేసి కవిత్వం అయిపోయిందనుకుంటే సరిపోదు..వాక్యం వాక్యాన్ని నాగార్జున సిమెంట్ అంత గట్టిగా అతికి పేర్చి వాక్యాలు వాక్యాలు ఇటుకలు ఇటుకలుగా గోడలుగా పేర్చి తాజ్‌మహల్ లాంటి ప్రేమకవిత్వాన్ని కట్టాడు జల్దివిద్యాధర్‌రావు అదే 'కోహినూరు' కవితాసంపుటి. ప్రేమకవిత్వమే గాక ఈ కవిత్వంలో సామాజిక సమస్యలపై ,యుద్ధం-శాంతిపై , ఉగ్రవాదం, మతతత్వంపై స్ఫూర్తివంతమైన కవితలు ఉన్నాయి.63కవితలు ఉన్నాయి ఈ పుస్తకంలో .కొన్ని కవిత్వపు పాదాలు ఇలా....కాలానికి నిలిచిన నమ్మకమేదైనా గొప్పదేగా(పే27)/మతాలన్ని పలకాలి ఏకైక వాక్యమై ప్రపంచశాంతి శపథం(పే74)/నీ ఓర చూరు చివర పుష్పించిన రెండు కుసుమాలు కావాలి(పే95)/యక్షలోకం నుండి గంధర్వలోకం పోతూ దారి తప్పావా(పే117)/దగ్గరైనా దూరమైనా అమలిన బంధంతో బక్కటవ్వచ్చు(పే137)/ఆ గీతలు ఆకాశం నుండి నిలువుగా మొదలయ్యాయా('పే151)...ఇలా డా.జెల్ది విద్యాధర్ కవిత్వపు వాక్యాలతో తాజ్‌మహల్‌ను కట్టాడు(పేర్చాడు!) ప్రేమకు కోహినూర్ వజ్రాన్ని అందించాడు!

# వర్గీకరణ జరిగినా మాల, మాదిగ వర్గాల కు జరిగే మేల్మీ లేదు

**అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, టి ఎస్, అధ్యక్షులు చెవూరి రాజు**




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : వర్గీకరణ జరిగినా మాల, మాదిగ సామాజిక వర్గాలకు ఒనగూరే ప్రయోజం ఎమీ లేదని,అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ అధ్యక్షులు. చెవూరి రాజు స్పష్టం చేశారు. నాంపల్లి లొ ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లొ ఆయన మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో మోడీ, రేవంత్ రెడ్డి లు పూర్తి స్థాయిలో ఎస్సి రిజర్వేషన్ లను ఎత్తే సే ప్రమాదం లేకపోలేదని, ప్రైవేటు రంగంలో తమ రిజర్వేషన్ లకోసం దళితులు పోరాడాలిసిన పరిస్థితి ఇప్పుడు ఉందని చెవూరి గుర్తు చేశారు.వర్గీకరణ జరగడానికి ప్రధానంగా మాల జాతి ద్వారా చట్టసబలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు, కుల సంఘాలు పెట్టుకుని నాయకత్వ నెరుపుతున్న నాయకులు, మేడావులుగా ముద్ర వేసుకున్న మాల విద్యావంతులు, అధికారుల కారంగానే వర్గీకరణ జరిగిందని చెవూరి రాజా దు య్యబట్టారు. పార్లమెంట్ చేయాలిసిన ఎస్సి వర్గీకరణ ను, సుప్రీం కోర్టు ఎలాచేసిందో అసలు రాజ్యాంగం దేశంలొ అమలులో ఉందా అనే సందేహం ప్రజల కు కలుగుతోందన్నారు. 59కులాలను తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దగా చేసిందని, ఎస్సి ల్లో లేని సంచార జాతులకు ఎస్సి రిజర్వేషన్ ల్లో భాగం ఎలా ఇచ్చారో, చట్ట సభలోని సభ్యులకు తోచక పోవడం వారి దివాళా కోరు విధానానికి నిదర్స నమని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర డివ్యుటీ సి ఎం సహా, మాల ప్రజాప్రతినిధులు నైతిక భాద్యత వహించి రాజీనామాలు చేయాలని చెవూరి డిమాండ్ చేశారు. సిగ్గులేని మాల నాయకులు ఇప్పుడు వారి తలలు ఎక్కడపెట్టుకున్నారో జాతికి చెప్పాలని డిమాండ్ చేశారు.

# తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఆక స్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస రావు పన్ను వసూళ్లపై కీలక ఆదేశాలు





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 07):హైదరాబాద్ రీజియన్ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జె. శ్రీనివాసరావు శుక్రవారం తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోజువారీ బయో మైనింగ్ పనులను పరిశీలించిన ఆయన, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశమైన ఆయన పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షించి, మార్చి 2025లోపు వంద శాతం పన్ను వసూలు చేయాలని బిల్ కలెక్టర్లకు, వార్డ్ అధికారులకు కఠిన సూచనలు చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట్ గోపాల్,డిప్యూటి ఈఈ జి.సునీత, మేనేజర్ ఎస్. శ్రావణ్ కుమార్, పర్యావరణ ఇంజినీర్ కన్నేశ్వర్ రావు తదితర అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.మున్సిపాలిటీలో పరిపాలనా పనితీరును మెరుగుపరచడంతో పాటు, నగర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను సమీక్షించి, అధికారులకు మరిన్ని మార్గదర్శకాలు ఇచ్చినట్లు రీజనల్ డైరెక్టర్ తెలిపారు.

# బీటెక్ విద్యార్థి ఆత్మహత్య...



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 07): బిటెక్ విద్యార్థిని సూసైడ్ చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది.వికారాబాద్ టౌన్ సిఐ భీమ్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కుల్కచర్ల మండలం, ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన క్షీరసాగర్ సత్యనారాయణ చాలా కాలంగా వికారాబాద్ పట్టణంలోని గాంధీకాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. బంధువుల పెళ్లి ఉండడంతో కుటుంబ సభ్యులతో కలిసి సత్యనారాయణ సొంత గ్రామం ముజాహిద్‌పూర్ కు బుధవారం వెళ్లాడు. కాగా బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న జ్యోతి (21) ఆన్లైన్ ఎగ్జామ్ ఉందని గురువారం వికారాబాద్‌లో ఉంటున్న అద్దె ఇంటికి వచ్చింది. శుక్రవారం సత్యనారాయణ కుటుంబీకులందరూ ఫ్రెష్ అప్ అయ్యి పెళ్లికి కావాల్సిన మొత్తం బట్టలు తీసుకుని వెళ్దామని వికారాబాద్‌లోని కిరాయికి ఉండే రూమ్ దగ్గరికి వచ్చారు. రూమ్ లోపలి నుంచి డోర్ పెట్టి ఉన్నది, కూతురు జ్యోతి ఎన్నిసార్లు పిలిచినా డోర్ తీయలేదు, ఏం జరిగిందని చుట్టు పక్కల ఉన్న వారి సహాయంతో ఎదయం 9 గంటల ప్రాంతంలో డోర్ పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా జ్యోతి ప్లాస్టిక్ నైలాన్ తాడుతో సీలింగ్ ఫ్యాన్ కోసం ఏర్పాటు చేసిన కొండికి ఉరివేసుకొని చనిపోయి వేలాడుతూ కనిపించిందని తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ భీమ్‌కుమార్ తెలిపారు.

# ఘనంగా రావులకోళ్ల బాల్‌రాజ్ కూతురు వివాహ వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07) : రావులకోళ్ల బాల్‌రాజ్ కూతురు వివాహ వేడుకలలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ నేత, సీనియర్ నాయకులు దేవేందర్‌రెడ్డి, భోగాల శ్రీనివాస్‌లు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలి

- హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్
- అనంతగిరిపల్లిలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ కళాశాల,పాఠశాలల్లో రాత్రి నిద్ర చేసిన అదనపు కలెక్టర్








వికారాబాద్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07):విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. వికారాబాద్ మండలంలో శివారెడ్డిపేట్ అనంతగిరిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఆయన రాత్రి నిద్ర చేశారు.గురువారం రోజు రాత్రి నిద్ర కార్యక్రమంలో భాగంగా ఆయన వికారాబాద్ మండలంలోని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులతో కలిసి ఎలా ఉన్నారని, ఎలా చదువుతున్నారని వారి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. రాత్రి నిద్ర చేయడం జరిగింది. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, రోజువారి దినచర్య గురించి అదనపు కలెక్టర్ ఆరా తీశారు.హాస్టల్ పరిసరాలను, వంటశాలను, మరుగుదొడ్లను, త్రాగు నీటి సంపును పరిశీలించడం జరిగింది.రోజు వారి మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజన విషయంలో రుచి , శుభ్రత పాటించాలని అన్నారు.విద్యార్థులతో కలిసి కాసేపు సరదాగా ముచ్చటించారు.విద్యార్థులు ఉండే గదులను, క్లాస్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థులకు రూములను పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మరియు గురువులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందించే భోజన విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని , ఎక్కువ కాలం నిల్వ ఉంచిన సరుకులను వాడొద్దన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని విద్యార్థులకు సూచించారు.మంచిగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థానాలను అధిరోహించ వచ్చని విద్యార్థులకు హిత బోధ చేశారు. విద్యార్థులకు చదువు అందించడంతోపాటు వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధగా ఉండాలన్నారు.తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుతున్న నిరుపేద విద్యార్థులను మన బిడ్డలుగా భావించి వారిని మరింత జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తించాలన్నారు.శుక్రవారం ఉదయం ఆయన విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసి ,నాణ్యత ప్రమాణలనుపాటిస్తూ , మంచి రుచి కరమైన భోజనం పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డెన్ లు తప్పనిసరిగా హాస్టల్ లోనే ఉండాలన్నారు.ఈ కార్యక్రమ హాస్టల్ వార్డెన్ కృష్ణ కుమార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ మండలంలో 28 అభివృద్ధి పనులకు రూ. కోటి 30లక్షలు మంజూరు

- ఈనెల 8న మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డిచే శంఖుస్థాపన
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మ ముదిరాజ్‌తో కలిసి వివరాలు వెల్లడించిన డిసిసి అధికారప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాల ఎస్సీ కాలనీల్లో రాష్ట్ర ప్రభుత్వం సిసి రోడ్లు, అంతర్గతమురుగుకాల్వల నిర్మాణానికి ఒక కోటి 30లక్షల రూపాయల సిఆర్‌ఆర్ నిధులు మంజూరుచేసినట్లు డిసిసి అధికారప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆ మనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌తో కలిసి శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో 28 అభివృద్ధి పనులకు గాను ప్రభుత్వం కోటి 30లక్షల రూపాయలు మంజూరుచేయడం జరిగిందని తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కృషిచేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ప్రజా సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని, కడ్తాల్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవచూపుతున్నట్లు చెప్పారు. కడ్తాల్ పట్టణంలో శనివారం నిర్వహించనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు.శంఖుస్థాపన కార్యక్రమానికి మండలంలోని అయా గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని శ్రీనివాస్‌రెడ్డి కోరారు.


# నీటి సరఫరా ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది...



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7): నీటి సరఫరా ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీతారాం దూళిపాళ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో మంచినీటి సదుపాయం కొరకు మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన అల్కాపూర్ టౌన్‌షిప్ పార్కుల్ నిర్మించిన 2.5మిలియన్ లీటర్ల కెపాసిటిగల మంచినీటి రిజర్వాయర్‌ను మొదలు పెట్టడం ఎంతో సంతోషదాయకం అని బిఆర్‌ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ మిషన్ భగీరదలో భాగంగా జనవరి 23, 2022లో 587కోట్లతో పలు మండలాలకు మంచినీరు అందించే లక్ష్యంతో అల్కాపూర్ టౌన్‌షిప్ పార్కుల్ నిర్మించిన 2.5మిలియన్ లీటర్ల కెపాసిటితో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ పనులు పూర్తి కాగా ఎన్నొ ఇబ్బందుల ఎదురుకాగా చివరికి బిఆర్‌ఎస్ పార్టీ తరపున పలువురు అధికారులను కలిసి విన్నవించుకొగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పనులను పూర్తి చేసి అవాంతరాలను అడ్డు తొలగించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ ఎంపి. రంజిత్‌రెడ్డిలను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిగితా రిజర్వాయర్‌లను కూడా ప్రారంభించి ప్రజల సమస్యలపై పోరాడాలని అన్నారు.

# ప్రజలకు న్యాయం.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

## ఎస్సి వర్గీకరణ బిసి కులగణన సంబరాలలో ఎమ్మెల్యే



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 07 ) : బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొందుర్గు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సి వర్గీకరణ, బిసి కులగణన తెలంగాణ అసెంబ్లీలో అమోదం పొందిన సందర్భంగా మండలంలో డప్పుల దరవుతో నిర్వహించిన సంబరాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే చేసి ఫలితాలను కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే వాడుకున్నారని తెలిపారు. బిసిల సంఖ్య తగ్గుతుందని తప్పుడు ఆరోపనలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేవ పథకాలు ప్రతి ఒక్క కులానికి చేరే విధంగా కృషి చేస్తుందని అన్నారు. సామాజిక న్యాయంతో ముందుకు సాగుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మాజి ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యానికి పునాది

★ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( ఫిబ్రవరి, 07):మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయి, కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం బలంగా ఉంటుంది అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్, గర్భశయ ముఖద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్‌పై ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి ప్రారంభించారు. వీరికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రఘునాథస్వామి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ..., వైద్య ఆరోగ్య శాఖ ఉచితంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, ఉద్యోగులకు వైద్య పరీక్షలు అందించడం అభినందనీయమైన చర్య అన్నారు. మహిళా ఉద్యోగులు గృహ బాధ్యతలు, కార్యాలయ పనులతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే అవకాశముందని, అట్టి పరిస్థితుల్లో వీరికి ఈ క్యాంప్ ఎంతో ప్రయోజనకరమని ఆమె పేర్కొన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఖరీదైనవైనా, ప్రభుత్వ సహకారంతో ఉచితంగా అందించడం గొప్ప కార్యక్రమమని ప్రశంసించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజిషియన్, గైనకాలజీ, డెర్మాటలజీ, డెంటల్, రేడియాలజీ విభాగాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్, స్వతవ క్యాన్సర్ కేర్ సంస్థల భాగస్వామ్యంతో ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించామని తెలిపారు.

### వైద్య శిబిరంలో నిర్వహించిన పరీక్షలు...



224 మంది ఉద్యోగులు వైద్య సేవలు పొందారు, 448 రక్త నమూనాలు సేకరించారు, 61 మందికి సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్, 124 మందికి ఓరల్ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, వైద్యులు, మెడికల్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.కళ్యాణకరమైన సమాజ నిర్మాణానికి మహిళల ఆరోగ్యం కీలకం. ఈ వైద్య శిబిరం మహిళా ఉద్యోగులలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడింది.